REGD: NO. H 18

ఏడి(ప్రతి 0–20 పై.

21–5–65 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 20



ఆంధ్ర 'బ్రిడ్జి' ఆటలపోటీలో ప్రథమ ద్వితీయ బహుమతులు రెండూ ఒంగోలు పొందింది. మొదటివరుసలో ఎడమనుండి మూడవవారు ప్రథమబహుమతి పొందిన టీమ్‌కెప్టెన్ డాక్టర్ సి. సాంబశివరావు; పైవరుసలో మూడవవారు ద్వితీయ బహుమతి పొందిన టీమ్‌కెప్టెన్ శ్రీ వి. వెంకటేశ్వరరావు.

# శ్రీ సంజీవరెడ్డి సంతుష్టత

## ఈసారి ఎన్నికలలో కాంగ్రెస్‌విజయం–ప్రాజెక్టులలో న్యాయం–ఉక్కుమంత్రిఆశాభావం

(మా హైదరాబాదు విలేఖరి)

హైదరాబాదులో మే నెలలోవున్న వారికి వేసవి కాలమంటే ఏమిటో తెలుస్తుంది. గత పదిహేనురోజులనుంచి ఎండలు కాచచ్చు, ఎండల కారణంగా నగరంలో వుండవలసినవారంతా వుండక పోవడంవల్లకానీయుండి, వాతావరణమంతా మందంగాను, స్తబ్ధంగానువుంది.

ఐనా ఆంధ్రదేశానికంతా సంబంధించిన కొన్ని ముఖ్యసంఘటనలు ఈ వారం, పదిరోజుల్లో జరిగాయి: ఇందులో ఒకటి రాజమండ్రివద్ద రైలువంతెనతోపాటు రోడ్డు వంతెననుకూడా నిర్మించడానికి భారత ప్రభుత్వం సమ్మతించడం. రెండవది, విశాఖవద్ద జింకు కరగింపు కర్మాగారాన్ని రూ. 30 కోట్ల పెట్టుబడితో, ప్రభుత్వరంగములో నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం సమ్మతించడం.

రైలు వంతెనతో, రోడ్డువంతెననుకూడా జోడించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి వ్యక్తిగతంగా ఎంతగా విముఖులుగా వున్నారో "జమీన్‌రైతు" పాఠకులకు బాగాతెలుసు. ఈ వైమనస్యాన్ని జయించి, ఆయన సుముఖత్వంతోను, ప్రధానమంత్రి ఆశీర్వచనాలతోను ఈ పథకానికి ఆమోదాన్ని పొందడం ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు సాధించిన విజయమని చెప్పవచ్చును. ఆయన టి. టి. కృష్ణమాచారిగారిని వ్యాయంగా కలుసుకొని, ఆంధ్రులు తమకు వ్యతిరేకులు అన్న ఆయన భావం నిరాధారమని నమ్మించి, ఆంధ్రదేశానికితరచూ వస్తూపోతూ వుండాలనిచెప్పి, ఆయన ఆమోదాన్నికూడా సాధించారు. త్వరలో కృష్ణమాచారిగారు ఆంధ్రదేశానికి రావచ్చును.

జింక్ కర్మాగారం పారిశ్రామికంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మన



తొలిసారిగా విదేశాలకు పోతున్న కేంద్ర ఉక్కుమంత్రి

దేశానికి ఎంతో వుపయుక్తమైనది. మనం యేటా చాలా జింక్ దిగుమతి చేసుకుంటున్నాము. ఈ కర్మాగారం పెట్టిన తరువాత, ముడిజింకును ఇతరదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసివుంటుంది. ఇందుకోసం ఉన్నత ప్రభుత్వోద్యోగులు ఇప్పుడే ఈరాన్ వెళ్తున్నారు. ఇతర దేశాల్లోకూడా లభించినప్పటికీ ఈరాన్ మన దగ్గరలో వున్నది. అక్కడినుంచి దిగుమతి చేసుకొనడమే మంచిదని అభిప్రాయపడుతున్నామని కేంద్రగనులు, వుక్కుమంత్రి నీలం సంజీవరెడ్డిగారు చెప్పారు. సంజీవరెడ్డిగారు క్రితంవారం ఇక్కడవిలేఖర్లతో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు. ఈ కర్మాగారానికి యంత్రాలు పోలెండునుంచి వస్తాయి. సంజీవరెడ్డిగారు ఈనెల 25 న విదేశ పర్యటనకు బయల్దేరి వెళ్తున్నారు. ఆయన మాస్కోలో పదిరోజులు గడిపి అక్కడినుంచి లండన్‌వెళ్లి, లండన్‌నుంచి పశ్చిమజర్మనీకివెళ్లి పోలండ్ వస్తారు. పోలండ్‌లో మిగతా విషయాలతోపాటు విశాఖ జింక్ కర్మాగారానికి కావలసిన యంత్ర పరికరాలగురించి అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరుపుతారు. మాస్కో, జర్మనీ, బ్రిటన్‌లలో ఆయన మన వుక్కు కర్మాగారాల విస్తృతీకరణనుగూర్చి సంభాషణలు జరుపుతారు.

సంజీవరెడ్డిగారు తమ జన్మదినోత్సవాన్ని ఏటా తిరుపతికొండపైన జరుపుకుంటారు. మే 19 వారి జన్మదినం. ఈసారి కూడా అందుకే ఆయన ఇచటికి వచ్చారు. కాని ఈమధ్య ఎన్నడూ లేనంతమంది కాంగ్రెసు నాయకులు, మంత్రులు, కార్యకర్తలు, శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు విమానాశ్రయానికి వచ్చారు. సంజీవరెడ్డిగారుకూడా చాలా సంతృప్తులు, సంతుష్టులుగా కనపడ్డారు.

ఆంధ్రదేశమంతా రాజకీయంగా సమైక్యంగా వుందనీ, విభేదాలన్నీ సమసిపోయాయనీ, వేమూరు, హిందుపురం, మానుకోట లోకసభ వుపఎన్నికలన్నింటిలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం; ఇలాంటి విజయాలే నాల్గవ జనరల్ ఎన్నికల్లోకూడా సాధిస్తామని సంజీవరెడ్డిగారు ఎంతో నమ్మకంతో అన్నారు. ఇలాంటి ఆశాభావమే వారు మన ప్రాజెక్టుల విషయంలో కూడా వ్యక్తంచేశారు.

వేమూరు అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నిక జరిగినపద్ధతి చిత్రంగావుంది. అక్కడ కాంగ్రెసువాదుల్లో పలువురు, స్వతంత్రపార్టీ అభ్యర్థిని సమర్థించారు. కాని కమ్యూనిస్టులు, ముఖ్యంగా రైటిస్టులు ఎక్కడ స్వతంత్రపార్టీ నెగ్గుతుందోనని, లెఫ్టిస్టులేమో రైటిస్టుఅభ్యర్థికి హెచ్చుఓట్లు వచ్చేస్తాయేమోనని లెఫ్టిస్టులు–ఉభయులూ కాంగ్రెసుఅభ్యర్థిని సమర్థించారు. లెఫ్టిస్టులు, వేమూరులో రైటిస్టుఅభ్యర్థిని బలపరచడానికి ముందే అంగీకరించారు. దీనికిబదులుగా, తమకు హెచ్చుబలమున్న మానుకోట (మహబూబాద్) లోకసభ వుపఎన్నికలో, లెఫ్టిస్టుఅభ్యర్థిని బలపరచడానికి రైటిస్టులు సమ్మతించారు. ఈ ఒప్పందాలు వారిలెవరినీ బాధించినట్లులేదు. ఉభయులు చాలాతేలికగా వాటిని విస్మ

—తరువాయి 5.వ పేజీలో

కోట కవల కార్యక్రమాలు

# అది సమితి సమ్మేళనంకాదు–నల్లపరెడ్డి సోదరుల నిర్మాణదక్షతా ప్రదర్శనం!

నల్లపరెడ్డి సోదర చతుష్టయం వారంరోజులపాటు కోటను ఒకవెలుగు వెలిగించారు; తాము ఒకవెలుగు వెలిగారు. ఒకవైపు 132 సంవత్సరాలకు తలవుగా సంభవించిన గ్రామశక్తి కోటమ్మ తిరునాళ్ల; ఇంకోవైపు సమితి చతుర్థ సమ్మేళనం. రెంటినీ మేళవించి, ఒక మాయా మహానగరాన్ని నిర్మించి, జిల్లానంతా రప్పించి, తమ నిర్మాణశక్తిని, ప్రతానరంజకతను దశదిశల వెదజల్లుకున్నారు, శ్రీ చంద్రశేఖరరెడ్డి సోదరులు. కోటకు మైలుదూరంలో ముప్పై, నలభై ఎకరాల మాగాణి ప్రదేశాన్ని గనిమలుకూడా లేకుండా చదునుచేసి, బజార్లతో, స్టాల్సుతో, వేదికలతో తీర్చి, విద్యుత్‌శోభితంచేసి, అనితర సాధ్యమైన కార్యంగా అందరి ప్రశంసలకు పాత్రులైనారు. రాష్ట్ర, దేశ పాలకులందరూచేరి, తమ శక్తిని, అధికార

—తరువాయి 6.వ పేజీలో



కోటసమితి అధ్యక్షుడు, కార్యదక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి.

లేటెస్ట్ అండ్ అప్‌టుడేట్ డిజైన్సు

* * * *

రోజురోజుకు సరిక్రొత్త రకములు - చూడవలెనంటే యిప్పటనే చూడాలి - వెలలు చాలా సరసము - అందరికి అందుబాటులో వున్నవి - అన్ని సరిక్రొత్త రకములు - యిటీవలనే ప్రారంభించబడినది.

శ్రీ సీతాలక్ష్మి హాలు

ప్యాన్సీ క్లాత్‌మర్చంట్సు (నిర్మల కాఫీ ఎదురుగా)

(ఫోన్ : : 568)

ట్రంకురోడ్డు — నెల్లూరు.

నిర్మల కాఫీపొడి

* * *

2–4–65 తేది మొదలు 22–5–65 తేది వరకు

కూపను బహుమతులు

* * *

స్కీము : 22–5–65 తేదితో ముగింపు

గనుక 23–5–65 తేదినుండి మా కాఫీపొడిలో కూపన్లు ఉంచబడవు. 22–5–65 తేది వరకు మీ వద్ద యున్న కూపన్లు మావద్ద మార్చుకొని కాఫీఫిల్టరు పొందవచ్చును.

మా శ్రేష్ఠమైన కాఫీపొడి - మీ ఎదుటనే తయారు చేయించి యివ్వగలము.

మా రెడ్ లేబిల్ "డీలక్సు" పక్కాపొడిని మరువకండి.

— ఇట్లు —

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు – నెల్లూరు.

